# మినీ కథ

"వాణీ…
ఓణీలేస్తున్నావా….!
బోణీ కొట్టమంటావా…?

నువ్వు ఊఁ….అను, నీ అణువణువున వేణువు పలికిస్తాను…" అన్నాడు సుబ్బారావు.

అది రెడీమేడ్ గార్మెంట్సు షాపు.

సుబ్బారావు కట్నం డబ్బులతో స్థాపించిన ఫరం. లంగాలు కుట్టించి హోల్‌సేల్‌గా అమ్ముతుంటాడు. వాణి, సుబ్బారావు కంపెనీలో టైలర్. ప్రతిరోజూ కనీసం ముప్పయి లంగాలు కుడుతుంది. ప్రతి లంగాకు ఆమెకి రూపాయి ఇస్తారు. నిన్నటివరకు వాణి లంగా జాకెట్ వేసుకుని వచ్చేది. ఈరోజు సడన్‌గా వోణీ వేసుకు వచ్చేసరికి సుబ్బారావుకి కళ్ళు జిగేల్‌మన్నాయి. బ్రా వేయని జాకెట్‌లోనుండి ఆమె వక్షోజాల షేప్ క్లియర్‌గా కనిపిస్తోంది. 'వాణి ఇంత అందంగా వుంటుందా…' కళ్ళార్పకుండా అదే చూస్తూ పై పలుకులు పలికాడు సుబ్బారావు.

కిలకిలా నవ్వింది వాణి. ఎగిరెగిరి పడ్డాయి స్తనాలు. "అబ్బాయిగారికి పైత్యం ముదురుతున్నట్లుంది… ఏంటా పాడు మాటలు?"

"పాడు మాటలా…నిజం వాణీ,నువ్వింత అందంగా వుంటావనుకోలేదు. ఇన్నాళ్ళు ఎక్కడ దాచావీ అందాలు…!"

సిగ్గుపడింది వాణి. "పెళ్ళయిన వాళ్ళు అలా మాట్లాడటం తప్పుకదూ….?"

"తప్పేముంది వాణీ, నిజంగా పొరపాటున చీరాలలో పుట్టావుగానీ, అదే చెన్నపట్నంలో పుట్టుంటే ఈపాటికి సినిమా వాళ్ళంతా మీ ఇంటిచుట్టూ తిరుగుతుండేవాళ్ళు, నీ కాల్‌షీట్ల కోసం….!"

"ఊరుకోండి… ఈ వారం బట్వాడా ఇప్పించండి!" అడిగింది వాణి.

"వారం బట్వాడా ఏం ఖర్మ ..నువ్వు ఊఁ అంటే నా రాజ్యానికి నిన్ను రాణిని చేసేస్తాను….!" అన్నాడు సుబ్బారావు.

"ఛీ ఛీ….ఉండు మీ ఆవిడకి చెబుతాను. అయినా ఇంట్లో బంగారంలాంటి పెళ్ళాం వుండగా ఇవేమి పాడు బుద్ధులు…?" కోపంగా అంది పయిట సవరించుకుంటూ వాణి.

"ఇంట్లో ఎంత బంగారమున్నా అప్పుడప్పుడు వెండిమీదకు మనస్సు పోతుంది



# బిజినెస్

## మినీ కథ

### పి.ఎస్. రామచంద్రుడు

వాణీ....!" అన్నాడు సుబ్బారావు.

"అంటే మీ ఆవిడ బంగారమూ, నేను వెండి అన్నమాట!"

"నో...నో... నువ్వు బంగారము, మా ఆవిడ వెండి...!"

"ఎందుకండీ... కట్టుకున్న ఆడదాన్ని పరాయి వాళ్ళముందు తీసిపారేస్తారు. కళ్ళు పోతయ్ జాగ్రత్త!" అంది వాణి.

"వాణీ...!" కసిగా రెండుచేతులూ నలుపుకున్నాడు సుబ్బారావు.

నవ్వింది వాణి. రెండడుగులు ముందుకేసి సుబ్బారావు తలను రెండుచేతులతో పట్టుకుని పైకెత్తి సూటిగా చూసింది కళ్ళలోకి. "చూడు, నాకు దారి చూపించి నోడివి. నేను నీబాగు కోరేదాన్ని. వెధవ ఆలోచనలతో మీ ఆవిడకు ద్రోహం చెయ్యకు!"

"ఇందులో ద్రోహమేముంది వాణీ. ప్రతిరోజూ సాంబార్ అన్నం తినలేం గదా! ఒకరోజు చికెన్, రెండోరోజు గుడ్డు, మూడోరోజు మటన్ ఇలా ఎన్ని వెరైటీస్ మార్చటం లేదు. ఇదికూడా అంతే. ప్రతి రోజూ పెళ్ళామేనా? అప్పుడప్పుడు బయట చిలక్కొట్టుడు కొట్టకపోతే మగవాడిగా పుట్టడం అనవసరం తెలుసా!"

"అలాగే మీ ఆవిడ అనుకుంటే...?" ఎదురు ప్రశ్న వేసింది వాణి.

"దేశం పురోగవృద్ధి సాధిస్తుందనుకుంటాను!" స్పోర్టివ్‌గా చెప్పాడు సుబ్బారావు.

ఏమి మాట్లాడాలో అర్థంకాలేదు వాణికి.

ఆమెకి అర్థం అయేలోగా అందుకుని ముద్దు పెట్టుకున్నాడు సుబ్బారావు. కరెంటు షాక్ కొట్టినట్లు ఒణికింది వాణి. "ఊ..." అని మూలిగి "బయట తోటి వర్కర్సున్నారు!" అంటూ వదిలించుకోబోయింది.

"నా గదిలోకి ఎవ్వరూ రారు....!"

"ఒద్దండీ..." తల వంచుకుంది వాణి.

"చూడు వాణీ... ఇది సృష్టికార్యం. తప్పేముంది. బ్రతికిన నాలుగు రోజులూ ఆనందంగా అనుభవించాలనేదే నా ధ్యేయం. అందులో తప్పులేదు!" వాణి అధరాలని అందుకుంటూ చెప్పాడు సుబ్బారావు.

బదులు చెప్పలేకపోయింది. సుబ్బారావు చేతిలో మైనంముద్దలా కరిగిపోయింది. ఆనందంగా వాణి అందాలని దోచుకున్నాడు సుబ్బారావు. బట్వాడా డబ్బులుకాక అదనంగా నాలుగువందలు యిచ్చాడు చీరెలు కొనుక్కోమని.

వాణికి తప్పు చేశానేమో అన్నఫీలింగు ఏర్పడింది. సుబ్బారావు సరోజని, రాణిని కూడా అనుభవించాడని తనకితెలుసు. అయినా అతనికి లొంగిపోయింది. ఆలోచించి ఓ దృఢ నిశ్చయానికి వచ్చింది.

పొద్దున్నే చీరె కట్టుకుని వచ్చిన వాణిని చూసి మతిపోయింది సుబ్బారావుకి. మిషన్ మీద లంగా ఎక్కించి కాళ్ళు ఆడిస్తూకుడుతున్న వాణిని చూస్తున్నాడు. తెల్లటి పాదాలు నైస్‌గా కదులుతున్నాయి. తలంటుకున్న వెంట్రుకలు ఫ్యాన్‌గాలికి ఆమె మొహంమీద పడుతున్నాయి. జారిపోతున్న పైటను పట్టించుకోకుండా అలాగే కుడుతోంది. ప్రక్కనుంచి ఆమె జాకెట్‌లోని భారాలు నిండుగా కనిపిస్తున్నాయి.

"వాణీ....!" పిలిచాడు సుబ్బారావు. తలతిప్పి చూసింది.

'లోపలికిరా...' అన్నట్లు సైగచేశాడు. అటూయిటూ చూసి ఎవరూ గమనించటం లేదని నిశ్చయించుకొని సుబ్బారావు గదిలోకి వచ్చింది.

"ఈ చీరలో ఎంత బాగున్నావో తెలుసా...!" అడిగాడు.

"ఎందుకు పిలిచారు...?"

గబుక్కున కౌగిలించుకుని నలిపేశాడు వాణిని. బుగ్గలు, పెదవులు ఆత్రంగా ముద్దు పెట్టుకున్నాడు.

"అబ్బ...వుండండి!" గోముగాచెప్పింది వాణి.

ఆగలేకపోయాడు సుబ్బారావు. నడుంకిందుగా చేతులు పోనిచ్చి ఎత్తుకున్నాడు వాణిని. ఉక్కిరిబిక్కిరయింది వాణి. ఎత్తి సోఫామీద పడేసి ఆమెని ఆక్రమించుకున్నాడు.

రోజులు గడుస్తున్నా. వాణిని వదలి వుండలేకపోతున్నాడు సుబ్బారావు. వీలు దొరికినప్పుడల్లా డబ్బు అడగటం మొదలు పెట్టింది. చిన్నప్పటినుంచి అనుభవించిన పేదరికం కళ్ళముందు మెదులుతుంటే భవిష్యత్తులోనయినా ఆనందంగా ఉండాలని అనుకుంది.

రెడీమేడ్ షాపులు ఎక్కువయ్యాయి. వాణి మత్తులోపడి సుబ్బారావు బిజినెస్ మీద మనస్సు లగ్నం చెయ్యలేదు. లంగాలు గుట్టలుగా పేరుకుపోయాయి. వర్కర్సుకి డబ్బులివ్వటం కష్టమయిపోతోంది.

"ఈ వారం డబ్బులివ్వండి ..!" తన ఒడిలో తల పెట్టుకొని పడుకున్న సుబ్బారావుని అడిగింది వాణి.

"ఏం డబ్బులో వాణీ... జీవితం మొత్తం ఇలాగే ప్రశాంతగా గడిపేయాలనుంది..!"

"డబ్బులు ఇంట్లో ఇవ్వకపోతే ఎలా?" అడిగింది వాణి.

"చూస్తున్నావుగా! బిజినెస్ లేదు. లంగాలన్నీ డెడ్‌స్టాక్ అయిపోయి నాకు చాలా ఇబ్బందిగా వుంది. నీకేం అయిదు నిముషాలు కాళ్ళూపితే అయిదురూపాయలు సంపాదిస్తావు.." చిలిపిగా చెప్పాడు సుబ్బారావు

పకపకా నవ్వింది వాణి. "పుట్టేటప్పుడే సెక్సు, సెక్సు అంటూ పుట్టుంటావు!"

"వాణీ ఈసీజనే సెక్సు. చూడు ఎక్కడ చూసినా "చిల్లు కొట్టారం, వైన్ అండ్ వుమన్, నీతిలేని ఆడది అంటూ మలయాళపు సినిమా పోస్టర్లు. ఆ థియేటర్ల ముందు జనం. స్ట్రెయిట్ పిక్చర్లకి కూడా రావటం లేదు అంత కలెక్షన్లు. రోజులనుబట్టి మనం కూడా మారాలిగదా! అందుకే నేనుకూడా సెక్సుకి ఇంపార్టెన్సు ఇస్తున్నాను. అందినంతవరకు అనుభవిస్తున్నాను. తప్పంటావా?" అడిగాడు.

బదులు చెప్పలేదు వాణి. దీర్ఘంగా ఆలోచించింది.

* * *

ఓ సంవత్సరం గిర్రున తిరిగింది. సుబ్బారావు మిషన్ కుడుతున్నాడు. వాణి లంగాలు అమ్ముతుంది.

"ఈ వారం బట్వాడా ఇప్పించండి!" చెమటలు తుడుచుకుంటూ వాణిని అడిగాడు సుబ్బారావు.